

# మార్క్స్ థియరీ

ఆనన్ద్

''డాక్టర్.. డాక్టర్... గుండెపోటు.. ఆటోలో తీసుకొచ్చాం... తొందరగా... తొందరగా...'' అంటూ గాబరాగా కార్డియాలజీ డిపార్ట్‌మెంట్ లోపలికి పరిగెత్తుకుంటూ వచ్చాడు రామారావు.. హడావుడిగా ఇద్దరు మనుష్యులు మోసుకొంటూ పేషెంట్‌ని తీసుకొస్తున్నారు. స్ట్రెచర్ కోసం వెయిట్ చేసే టైమున్నట్టు లేదు.

పుస్తకం ముందేసుకొని కునుకుబాట్లు పడుతున్న కార్డియాలజీ పీజీ శిరీష్ చంద్ర ఒక్కసారి ఉలిక్కిపడ్డాడు. లేచి గుమ్మం దగ్గరకొచ్చేసరికి చేతుల మీద మోసుకొస్తున్న మనిషి కనిపించాడు. వెంటనే స్టాఫ్ నర్సులని అలర్ట్ చేసి ఎమర్జన్సీ బెడ్ మీద పేషంట్‌ని పడుకోబెట్టి రెససిటేషన్ చెయ్యడానికి ప్రయత్నిస్తూ వుండగానే ఒక నర్స్ డ్యూటీ డాక్టరుని రూం నుండి తీసుకొచ్చింది.

"బ్రింగ్ డి.సి. మోనిటర్ అర్జంట్" అంటూ రంగప్రవేశం చేసాడు జనరల్ మెడిసిన్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ రంగధామం.

"రెసిస్టేషన్‌కు సరిగా రెస్పాండ్ అవుతున్నట్టు లేదు"

"డోంట్ వేస్ట్ యువర్ టైం డి.సి. మోనిటర్ వచ్చేంతవరకూ కార్డియాక్ మసాజ్ చెయ్యి".

రెండు మూడు సార్లు ప్రెజర్ అప్లై చేసేలోపున డి.సి. మోనిటర్ వచ్చింది. వెంటనే దాన్ని కనెక్ట్ చేసి 3సెకన్లు షాక్ ఇచ్చేసరికి స్వర్గలోకపు ద్వారాన్ని చేరబోతున్న ఆ మనిషి ఆత్మ పరిగెట్టుకొంటూ వచ్చిందా అన్నట్లు ఒక్క కుదుపుతో మళ్లీ కొట్టుకోవడం ప్రారంభం అయ్యింది ఆ పేషంట్ గుండె. మరో రెండు ప్రయత్నాలలో గుండె కొట్టుకోవడం ప్రారంభం కాకపోతే డెత్ ఆన్ ఎరైవల్ రిపోర్ట్ వ్రాయాల్సి వచ్చేది. గుండె కొట్టుకోవడం ఎప్పుడైతే ప్రారంభం అయ్యిందో శిరీష్‌చంద్ర మిగిలిన పనుల్లో నిమగ్నమైపోయాడు. ముందుగా ఆ విధంగా గుండె ఆగిపోవడానికి కారణం కనుక్కోవాలి. దాని కోసం తన పరిజ్ఞానాన్నంతా ఉపయోగించేద్దామనుకొంటున్నాడు. ముందుగా పల్స్ ఆక్సీమీటర్, ఇసిజి మోనిటర్ ఆ పేషంట్ బోడీకి కనెక్ట్ చేసాడు. వీటి వల్ల పల్స్‌రేట్, ఆక్సిజన్ సేచురేషన్, గుండె కొట్టుకోవడానికి సహకరించే వివిధ ప్రాంతాల వోల్టేజీలు తెలుస్తాయి. దాంతో ఆ రోగి ట్రీట్‌మెంట్ డిసైడ్ చేస్తాడు.

పేషంట్ రాత్రి వస్తే తనదే బాధ్యత అంతా. ఎందుకంటే డ్యూటీ డాక్టర్ సాధారణంగా మరో డిపార్ట్‌మెంట్ వాడయివుంటాడు. అందువల్ల అతను ఎమర్జన్సీని టేకిల్ చేయగలడు గానీ మిగిలిన ట్రీట్‌మెంట్ తనేం చెయ్యలేడు. కాకపోతే తన అదృష్టం కొద్దీ ఈ రోజు రంగధామం జనరల్ మెడిసిన్ వాడూ అందులోనూ చాలా సీనియర్ కాబట్టి అంత భయపడాల్సిన అవసరం లేదు. లేకపోతే ఫోన్‌లో కాల్ డాక్టర్‌ని కాంటాక్ట్ చేసి తనే డీల్ ఎయ్యాల్సివచ్చాది.

"సిస్టర్ డ్రిప్ పెట్టండి బ్లెడ్ సేంపిల్ తీసుకొని బ్లెడ్ షుగర్, సీరం ఎలెక్ట్రొలైట్స్, బ్లెడ్ క్రియేటినిన్, బ్లెడ్ యూరియా చెయ్యడానికి పంపండి. కొంచెం పేషెంట్ నార్మల్ అయిన తర్వాత చెస్ట్ ఎక్స్‌రేకి ఆర్టీరియల్ బ్లెడ్ గేస్ ఎనాలిసిస్‌కి పంపించవచ్చు".

"ఓకే డాక్టర్ నౌ సిట్యువేషన్ ఈజ్ అండ్ కంట్రోల్ బట్ డోంట్ బీ హర్రీ ముందు నూకోస్కోపీ రిజల్ట్ రానీ అప్పుడు చూద్దాం" అన్నాడు కొద్దిగా నవ్వుతూ.

కొంచెం కన్ఫ్యూజ్ అయ్యాడు శిరీష్‌చంద్ర. తనింతవరకూ నూకోస్కోపీ గురించి వినలేదు తను గ్రేడ్యుయేషన్ చేసిన కాలేజీలో కూడా అలాంటి ఇన్‌స్ట్రుమెంట్ ఉందన్న విషయం తనకి తెలియలేదు. పీజీ చేస్తూ తను మరెవర్నీ అడగలేడు అందుకే విననట్లుగా "ఓకే సర్ కనీసం డ్రిప్ పెట్టించెద్దాం" అన్నాడు.

"ఓకే ప్లీజ్ కేరీయాన్"

ఒక అరగంట తర్జన భర్జన అయిన తర్వాత ఆ వచ్చిన పేషెంట్ బ్రతుకుతాడన్న నమ్మకం వచ్చింనట్టుంది రంగధామాన్కి.

"శిరీష్ నౌ యూకెన్ కేరీయాన్ విథ్ ది రొటీన్ టెస్ట్స్ నూకోస్కోపీలో పోజిటివ్ రిజల్ట్ వచ్చింది" అన్నాడు.

అందరూ నవ్వుతూ వుంటే తనకీ నవ్వక తప్పలేదు ఈసారి. కానీ ఈ నూకోస్కోపీకి సేంపిల్ ఎప్పుడు పంపాడో రిజల్ట్ ఎప్పుడు వచ్చిందో అర్థం కాకపోయినా పట్టించుకోకుండా.

"ఓకే సర్" అంటూ తన పని తను చేసుకుపోతున్నాడు. హాస్పిటల్ ఎడ్మిషన్ కోసం కేజువలిటీకి ఒక కాగితం మీద ఇన్‌స్ట్రక్షన్ వ్రాసి పంపాడు. ఎడ్మిషన్ పేపర్లు వస్తే ఆ పేషెంట్‌ని ఐసియు లోకి తీసుకు వెళ్ళాలి. అక్కడే అసలు ప్రాబ్లం అంతా ఎంత పెద్ద హాస్పిటల్ అయినా బెడ్లు చాలవు. ఉన్న కొద్ది పాటి బెడ్లకి రికమెండేషన్లు కొంతమందికి జనరల్ వార్డ్‌లో సౌకర్యాలు తక్కువైపోతాయని రికమెండేషన్లతో ఐసియు లో వుండిపోతారు. వాళ్ళని అక్కడనుండీ బైటకు పంపగలిగే ధైర్యం ఎవరికీ వుండదు.

***

"ఇదిగోనండీ ఎడ్మిషన్ కాగితాలు" అంటూ అందించాడు రామారావు.

"ఓకే మీరా కాగితాల్ని స్టాఫ్‌నర్స్‌కి యివ్వండి. తను బెడ్ ఎలాట్ చేస్తుంది" అన్నాడు శిరీష్ మరేం చెయ్యాలో తెలియక.

"సిస్టర్ ఇవిగోనండీ ఎడ్మిషన్ కాగితాలు"

"మీకు బెడ్‌కేమైనా రికమెండేషన్లు వున్నాయా"

"బెడ్‌కి రికమెండేషన్లేంటమ్మా అర్ధరాత్రి పరిగెత్తుకొని వస్తే"

"ఓ అయితే మీకు బెడ్ దొరకడం కష్టం మీకు నిజంగా బెడ్ దొరకాలంటే సి ఎమ్ లేదా అంత కన్నా పైవాళ్ళ రికమెండేషన్ కావాలి. ఎందకంటే ఇప్పుడున్న వాళ్లంతా మంత్రుల రికమెండేషన్ మీదే వున్నారు. వాళ్ళని జనరల్‌వార్డ్ లోకి పంపాలంటే కనీసం మీకు ఛీఫ్ మినిష్టరు గారి రిక మెండేషన్ కావల్సిందే"

"చూడమ్మా నువ్వే ఎలాగైనా చూడాలి మాకిక్కడ ఎవరూ తెలియదు. మా దగ్గర రికమెండేషన్ కూడా లేదు అది తేగలిగే శక్తి కూడా లేదు".

"అయితే కష్టమే అయినా ట్రైచేస్తాను" అంటూ రిజిష్టరులో పేజీలు త్రిప్పి "5బి లో పడుకోబెట్టండి" అని సాధికారికంగా చెప్పింది.

లోపలికి వెళ్లిన రామారావుకు 5బి ఎక్కడవుందో అర్థంకాలేదు. సాధ్యమైనంతవరకూ తక్కువ మందిని నిద్రలేపుదామని ప్రయత్నిస్తూ, కనుక్కొంటూ 5వ నెంబరు బెడ్ దగ్గరకొచ్చేడు.


"ఏమండీ 5బి ఎక్కడో చెప్తారా" మరి ఎవర్నీ అడగాలో తెలియక ఆ బెడ్ మీద పడుకొన్న పేషెంట్‌నే లేపి అడిగాడు రామారావు.

"ఏంటండీ నిద్ర పాడుచేసారు" అని తిట్టుకొంటూ "ఈ కిందేనండీ" అంటూ మళ్లీ నిద్రలోకి జారుకొన్నాడు.

ఈ సారి కళ్ళు తేలవెయ్యడం రామారావు పనయ్యింది. క్రింద అంటే నేల మీద మంచం కానీ మరేదీ కానీ లేకుండా ఆశ్చర్యపోతూ చుట్టూ చూసాడు. ఇంచుమించు ప్రతీ మంచం క్రిందా ఒక దుప్పటి పరచివుంది. దానిమీద పేషెంట్లు వెంటనే మరి టైంవేస్ట్ చెయ్యకుండా తెచ్చుకొన్న దుప్పట్లలో ఒకటి నేలమీద పరిచి...

"సిస్టర్ ఇంతేకదా"

"పేషెంట్‌ని తీసుకొచ్చెయ్యండి"



''స్ట్రెచర్ ఏమైనా''

''అలాంటివేం ఇంతరాత్రప్పుడు దొరక వండీ. మీరు హాస్పటల్‌లోకి ఎలా తెచ్చారో అలాగే యిక్కడికీ తీసుకురండి''

''ఈ రాత్రికి అక్కడే వుంచితే'' జంకుతూ జంకుతూ అడిగాడు.

''మరో ఎమర్జన్సీ కేసు రానంతవరకూ పర్వాలేదు. ఎమర్జన్సీ కేసువస్తే మాత్రం అతన్ని ఆ ప్రక్కనే నేల మీద పడుకోబెట్టి ఎమర్జన్సీ కేసుని బెడ్ మీద పడుకోబె డ్తారు''.

దాంతో భయపడ్డాడు రామారావు. ఏదో యిప్పుడిప్పుడే తేరుకొంటున్నాడు అలా చేస్తే మళ్ళీ మొదటికి వస్తుందేమో నని

''వద్దులెండి తెచ్చేస్తాం మీరు కొంచెం హెల్ప్ చెయ్యాలి. సెలైన్ బాటిల్ వుంది కదా''

''ఓకే..'' అంటూ సెలైన్ బాటిల్ స్టాండ్ నుండీ తీసి పట్టుకొని బైల్దేరింది ఆ మనిషిని మోస్తున్న వాళ్ళ వెనక. ఆ మని షిని జాగ్రత్తగా 5వ నెంబరు బెడ్ క్రింద పడుకోబెట్టేంతవరకూ ఆగి.

''సెలైన్ స్టాండ్ ఏదీ''

అక్కడే వుండిపోయిన సెలైన్ స్టాండ్ తీవడానికి పరిగెడుతున్న రామారావుని ఆపి..

''ఎక్కడా పరుగు సెలైన్ స్టాండ్ అంటే సెలైన్ బాటిల్ ఎవరు పట్టుకొంటారని ఇంతకీ మీ రెంతమంది వచ్చారు''

''నేను కాక మరొకాలొచ్చారండీ కానీ ఆ సెలైన్ బాటిల్ ఎంత సేపు అలా పట్టు కోగలరండీ''

''పేషెంటేమౌతాడు మీకు''

''మా నాన్నండీ''

''అతను బ్రతకాలనుకొంటే మీకు పట్టుకోక తప్పదు ఆ తర్వాత మీ యిష్టం''

''ఆ నేను పట్టుకుంటానండీ'' అన్నాడు రామారావు కంగారుగా సెలైన్ బాటిల్ అందుకొంటూ.

''అలా కాదు కూర్చుని పట్టుకొంటే సరిగ్గా వెళ్ళదు నిలబడి పట్టుకొండి''

''మేం యిద్దరమే వున్నాం సిస్టర్ ఒకరి తర్వాత ఒకరం పట్టుకొన్నా 12గంటలు పట్టుకొని నిలబడడం అంత సులభం కాదేమో మరే అవకాశం లేదా అండీ''

''రాత్రి మరే అవకాశం లేదు రేపు ఉదయం మార్కెట్లో కొనుక్కు తెచ్చుకోవచ్చు''

''కొనుక్కోవాలంటే డబ్బులు'' అంటూ నసి గాడు రామారావు.

ఇంతట్లోకి మళ్ళీ వచ్చిన డ్యూటీ డాక్టర్ పేషంట్‌ని పరీక్షించి, ప్రక్కనున్న ఇన్‌స్ట్రుమెంట్స్‌ని చూసి సంతృప్తిగా తలాడించి

''శిరీష్ నువ్వన్నట్టుగా రేపు మోర్నింగ్ చెస్ట్ ఎక్స్ రేకి ఆర్టీరియల్ బ్లెడ్ గేస్ ఎనాలిసిస్‌కి వీటితో పాటూ 3డి ఎకో, కలర్ డాప్లర్ టెస్టులకి కూడా పంపండి.



## సెక్స్ బాంబ్

బాలీవుడ్‌లో ఇప్పుడు సెక్స్ బాంబ్‌లకు కొదువే లేదు. మొన్నటికి మొన్న బిపాషా, ఇప్పుడు మల్లికా. ఎవరైతేనేం జనానికి కావాల్సింది పెద్ద ఎంటర్‌టైన్‌మెంట్. ఇలా వినో దాన్ని నేనూ పంచగలనని తెరమీదికొచ్చింది తన్వీ వర్మ. ఒకప్పటి మిస్ మధ్యప్రదేశ్‌గా కూడా అందాల పోటీల్లో గెలుపొందిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు రొమాన్స్ సిని మాల్లో తెగ నటిస్తోంది. గత ఏడాది కె.సి.బొకాడియా నిర్మించిన 'బోల్డ్' సినిమాలో ఈ ముద్దుగుమ్మ బరితె గించి కొన్ని సెకండ్లపాటు టాప్‌లేకుండా కనిపించింది. ఇప్పుడేమో ' ఏక్ సే మేరా క్యా హోగా'లో సెక్సీగా నటించనుంది. తన్వీవర్మకు ఇలా నటించడం కొత్తేమీ కాదు. అవకాశమిస్తే చాలు, ఎలాంటి పోజుల్లోనైనా హాయిగా నటిస్తానని చెబుతోంది. ఇంతకీ ఇప్పుడు బాలీ వుడ్‌లో తన్వీ సెక్స్‌బాంబ్స్ లిస్టులో చేరిపోయింది. కానీ ఎంత కురుచ దుస్తుల్లో నటించినా తన్వీకి అనుకున్నంత పేరు రాకపోవడమే విచిత్రమనిపిస్తోంది. నిజంగా ఇది బ్యాడ్‌లక్!

ఇట్ లుక్స్ మయోకార్డియల్ ఇన్‌ఫార్‌క్షన్ వియ్ షుడ్ కన్ఫర్మ్ ది డేమేజ్''

''ఇంతకీ నూకోస్కోపీ పోజిటివేనా డాక్టర్'' అంది స్టాఫ్ నర్స్ నవ్వుతూ.

''నూకోస్కోపీ రిజల్ట్ పోజిటివ్ కౌంట్ సేఫ్ జోన్ లోనే వుంది'' అన్నాడు నవ్వుతూ శిరీష్ చంద్ర వైపు చూస్తూ.

శిరీష్ చంద్రకి తలతీసేసినంత పనయ్యింది. స్టాఫ్ నర్స్‌కి కూడా తెల్సిన విషయం తనకి తెలియక పోవడంతో రంగధామాన్ని అడిగి తెల్సుకోవడం తప్పు కాదనిపించింది. మొహమాటాన్ని వదులు కొని అడిగాడు ''మాస్టారూ నాకు ఈ నూకో స్కోపీ ఏంటో అర్థం కావడం లేదు. ఇంతవ రకూ ఎవరూ చెప్పగా వినలేదు కూడా''

''నూకోస్కోపీ తెలియదా ఈ మెడికల్ కాలేజీ కాదుగదా ఇది ఇక్కడ కనిపెట్టిందే అందువల్ల తెలియకపోవచ్చు. ఇంతకీ ఏ కాలేజీ నుండి చేసావు గ్రేడ్యుయేషన్'' అన్నాడు పక పకా నవ్వుతూ రంగధామం.

''ఈ కాలేజీ కాదండి'' తన కాలేజీకి చెడ్డ పేరు తెస్తున్నానని బాధ పీకుతూండగా

''ఎకార్డింగ్ టూ నూక్స్ థియరీ వియ్ కెన్ డిసైడ్ ది ఛాన్స్ ఆఫ్ సర్వైవల్ ఆఫ్ ఎనీ పేషంట్ హియర్ నా రూంకి వస్తే నూక్స్ థియరీ క్లియ ర్‌గా డిస్కస్ చేస్తాను'' అంటూ హడావుడిగా వెళ్ళిపోయాడు పేషెంట్లకి సంబంధించిన మను ష్యులు వింటున్నారని.

***

భయపడుతూ మొహమాటపడుతూ సిగ్గు పడుతూ డాక్టర్ రంగధామం రూంలోకి నెమ్మ దిగా వెళ్ళాడు శిరీష్‌చంద్ర.

''వాట్ శిరీష్ ఎనీ ప్రాబ్లం'' నిద్రపోవడాన్కి వుపక్రమిస్తున్న రంగధామం.

''నో సర్ నూకోస్కోపీ గురించి తెల్సు కొందామని'' ఎంత సిగ్గుపడవల్సిన విషయం అయినా తనకు తెలియని విషయం ఇప్పుడు తెల్సుకోకపోతే ఇంకెప్పుడూ తెల్సుకోలేడన్న విషయం మెడికల్ ఫీల్డ్‌లో వున్న అన్‌సెర్టనిటీ స్‌కి తన అజ్ఞానం కూడా జోడిస్తే ఇంక తను ఈ ఫీల్డ్‌లో సక్సెస్ అవడం కష్టమే అనుకొంటూ మొహమాటపడుతూ అడిగాడు. పకపకా నవ్వాడు రంగధామం దాంతో మరీ సిగ్గు పడి పోయాడు శిరీష చంద్ర.

''నేనెక్కడా చదవలేదు ఎవ్వరూ ఇంతవ రకూ చెప్పలేదు. అది ఎంత ఉపయోగమో మీరు చెప్పినదాన్ని బట్టీ అర్థం అవుతోంది.

''శిరీష్ అది మన కాలేజీలో చదివిన వాళ్ళకే తెలుస్తుందయ్యా అంత బాధపడాల్సిన పన్లేదు ఎందుకంటే మన హాస్పిటల్ చాలా పెద్దది దీనిలో అన్నిఫెసిలిటీస్ వున్నాయి కానీ అవ సరం అయినప్పుడు అవి అందరికీ అందవు. రికమెండేషన్ వుంటే ఏమైనా దొరుకుతాయి. డాక్టర్లు చాలా అనుభవజ్ఞులు అన్ని రకాల ఇన్ స్ట్రుమెంట్స్ వున్నప్పటికీ ఆ డాక్టర్ల అనుభం ఆ ఇన్‌స్ట్రుమెంట్స్ దొరుకుతాయా లేదా అన్నది ఆ టైంలో ఎన్ని రికమెండేషన్లు వచ్చాయి. వాటి వెయిట్ ఎంత అన్నదానిమీద ఆధారపడి వుంటుంది. అందుకే మనకి నూక్స్ థియరీని ఫాలో అవక తప్పదు. ఇక్కడ నూక్స్ థియరీతో పని చేసేదే నూకోస్కోపీ దీనిలో వచ్చే కౌంట్ మనకి ఆ పేషెంట్ బ్రతుకుతాడో లేదో చెప్తుంది''

''ఇంతకీ నూక్స్ థియరీ ఏంటండీ''

పక పక నవ్వుతూ ''నీకు తెలియదా భూమ్మీద నూకలున్నవాళ్ళే బ్రతుకుతారని చెప్పే మన పాత కాలపు సిద్ధాంతమే ఈ నూక్స్ థియరీ''

''ఆఁ''

★